
# బ్యూటీస్పాట్



డిసెంబర్ నెల చలి గాలి. ఎండెక్కినా ఇంకా ఒంటిని తాకుతూనే ఉంది. ప్రణీత్ రిస్ట్‌వాచ్ చూసుకుంటూ ఇంకా రాని బస్‌మీద విసుక్కున్నాడు.

అతను ప్రతిరోజూ ఆఫీసుకి స్కూటర్ మీదనే వెళ్తాడు. స్కూటర్‌కి రిపేర్ రావడంతో ఆరోజు బస్‌ని ఆశ్రయించాల్సి వచ్చింది.

మరికొన్ని క్షణాల నిరీక్షణ తరువాత వచ్చింది మామకొండ బస్. నిరీక్షణ ఫలించినందుకు సంతోషిస్తూ బస్సు ఎక్కాడు ప్రణీత్. అంత రద్దీగా లేదు. ఆఖరిసీటు ఖాళీగా కనిపించింది. ప్రణీత్ భుజానికున్న లంచ్‌బ్యాగ్ సరిచేసుకుంటూ అటు కదిలాడు. చివరి సీటు చేరుతుండగా అతని దృష్టి ఒక మెరుపుతీగ మీద పడింది. సహజంగానే అతని కళ్లముందు ధడేళ్‌న మెరుపు మెరిసింది.

ప్రణీత్ ఒక్క క్షణం తనను తాను మరిచిపోయాడు. అలా నిలబడిపోవడం బాగుండదని యాంత్రికంగా ఒక అడుగు ముందుకేసి ఆఖరిసీటులో కూలబడ్డాడు. ఇనుపరజను అయస్కాంతం చేత ఆకర్షించబడినట్టు ప్రణీత్ చూపులు ఆ మెరుపుతీగ ఒంటికి అతుక్కుపోయాయి. ప్రణీత్ ముందు సీటులో ఆ మెరుపుతీగ ఒక్కతే కూర్చుని ఉంది.

ఆమె నల్లటి జుట్టు నిగనిగా మెరుస్తోంది. నల్లటి సైడ్‌పిన్స్, జడ నిండుగా నల్లజాజులు, చెవులకు బ్లాక్‌స్టోన్స్ ఉన్న బంగారు చెవిపోగులు. మెడలో సన్నటి గోల్డ్‌ఛెయిన్. బ్లాక్ జాకెట్. కుడిభుజం నుంచి కొద్దిగా జాకెట్ బయటకువచ్చి కనిపిస్తున్న బ్లాక్ బ్రాస్ట్రాప్. బ్రౌన్ కలర్ కాటన్ శారీ. అన్నింటికీ మించి ప్రణీత్‌ని ఆకర్షించింది లోకట్ జాకెట్ వలన అనాచ్ఛాదితంగా కనిపిస్తున్న ఆమె వీపు. దానిమీద ఉన్న కందిగింజంత నల్లటి పుట్టుమచ్చ. పసిడి ఛాయ మేని మీద నల్లటి మచ్చ, సృష్టిలోని అందమంతా అక్కడే కేంద్రీకృతమైనట్లు అనిపిస్తున్నది. ప్రణీత్‌కి ఆ క్షణం ఒక్కసారి మృదువుగా ఆ బ్యూటీ స్పాట్‌ని ముద్దాడాలన్న కోరిక కలిగింది.

తరువాత పరిణామాలు ఊహించుకుని ఆ ప్రయత్నం విరమించుకున్నాడు. ప్రణీత్ చూపుల దూకుడుకు కళ్లెం వేస్తూ కండక్టర్ వచ్చాడు. ప్రణీత్ అయిష్టంగానే ఆమె మీద నుంచి చూపు మరల్చి కండక్టర్‌తో 'మునగపాక' అని చెప్పి అయిదురూపాయిల నోట్ అందించాడు.

ఆమె టిక్కెట్ తీసుకునేటప్పుడు ఎక్కడికి వెళ్లాలో తెలుసుకుందామని ప్రణీత్ చెవులు రిక్కించాడు. కానీ ఆమె అంతకుముందే టిక్కెట్ తీసినందున, కండక్టర్ ఆ బ్యూటీవంక ఒక్క చూపు విసిరి ముందుకు కదిలాడు.

**ఎన్. శివనాగేశ్వరరావు**

కండక్టర్ ఇంకా టిక్కెట్లు కట్ చేస్తూ ఉండడంతో డ్రయివర్ నెమ్మదిగా బస్ నడుపుతున్నాడు. ప్రణీత్ దృష్టి మరలా ఆమె వీపును తాకింది. కందిగింజంత పుట్టుమచ్చ కవ్వింపుగా నవ్వింది. మరలా ముద్దాడాలన్న కోరిక చెలరేగింది.

ఆమె పొడవాటి జడ సీటు క్రిందకు జారి ప్రణీత్‌ముందు నాగుపాములా కదులుతున్నది. ప్రణీత్ అటూ, ఇటూ చూసాడు. ఎవరూ తనను చూసే ఛాన్స్ లేదని నిర్ధారించుకుని కుడిచేత్తో ఆమె జడకుచ్చుతాకాడు. పట్టులా మెత్తగా ఉంది.

అంతలో ఆ మెరుపుతీగ జడముందుకు లాక్కుంది. 'ఈవిడగారికి వెనక గాని కళ్ళు లేవు కదా!' అనుకున్నాడు ప్రణీత్. ఆమె జడనుంచి వస్తున్న సన్న

**A**

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

జాజుల వాసన మత్తెక్కిస్తోంది. ప్రణీత్ తన ( ్మచారి జీవితంలో తొలిసారి
పూలకంత ఘాటైన వాసన ఉంటుందనీ, వ సునంతగా కైపెక్కిస్తుందని
తెలుసుకున్నాడు.

ప్రణీత్ చూపు ఆమె జాకెట్ మీద పడింది. జాకెట్ బయటకు వచ్చి తొంగి
చూస్తున్న బ్రాస్ట్రాప్ 'హలో!' అని పలకరిం ది. ఆమె జాకెట్‌ని అంత
అందంగా కుట్టిన టైలర్‌ని మనసులో తిట్టుక ్నాడు ప్రణీత్. 'అక్కడ ఆ
ఒంపుతిప్పకపోతే ఈ బ్రా బయటపడేదా? ఐ ంతగా ఇబ్బంది పెట్టేదా?'
అనుకున్నాడు.

ప్రణీత్ ఆమె అందం మరింతగా చూడాల ాస్త ప్రక్కకు జరిగాడు. ఆమె
తల ప్రక్కకు తిప్పి విండోలోంచి చూస్తున్న చూస్తూ కనుకొసలనుంచి
ప్రణీత్‌ని గమనిస్తున్నది. అది తెలుసుకున్న ప్ర ీత్ ఛాతీ విశాలమైంది.

అక్కడనుంచి మునగపాక చేరడానికి పావుగ ు ప్రయాణం. ఆ తరువాత
ఆమెవరో... తనెవరో! ఎన్నడూలేని ప్రణీత్‌క రదాగా అల్లరిచేయాలనిపిం
చింది.

అంతలో ఆమె పెట్టుకున్న సన్నజాజులను ఒక పువ్వు క్రిందకు
జారింది. ప్రణీత్ చటుక్కున అది క్రిందపడ ండా చేతిని
అడ్డుపెట్టి అందుకున్నాడు. అరచేతిలోని ఆ న్నజాజిని
చూస్తుంటే దేవలోకం నుంచి జారిపడిన పా ధికా
పుష్పంలా అనిపించింది. ఒక్కసారి ఆ పూ గాఢంగా
ఆఘ్రాణించాడు. ఆ చిరుసవ్వడికి ఆమె వె ిరిగింది.
అతని చేతిలో ఉన్న సన్నజాజిని చూడగానే ఆ ుకు
విషయం అర్థమైంది. అతన్ని చిరుకోపంతో ాసింది.

బస్ నెమ్మదిగా బైపాస్ సమీపించింది. అంత ఎదురుగా వస్తున్న లారీ బస్‌కి అడ్డం వచ్చింది బస్ ముందుకు వెళ్లడం ఇబ్బంది అయింది. 'నీది రాంగ్‌రూట్ అంటే నీది రాంగ్‌రూట్' అని బస్ డ్రైవర్, లారీ డ్రైవర్ గొడవపడసాగారు. బస్‌లో ప్రయాణికులందరూ ఆలస్య అవుతున్నందుకు తెగ చిరాకుపడ్డారు. ప్రణీత్ మాత్రం మహదానందం అనుభవించాడు.

'ఇలా అయినా ఈ సుందరి సౌందర్యాన్ని మరికొంతసేపు తిలకించవచ్చు. కదా!' అనుకున్నాడు. ప్రక్కనున్న టీ స్టాల్ నుంచి 'కరిగిపోయాను కర్పూర వీణలా....' అన్న పాట వి న్తున్నది. ప్రణీత్ చూపు మరలా ఆ బ్యూటీ వీపు మీదనున్న బ్యూటీస్పాట్ మీద పడింది.

డ్రైవర్ల గొడవ తేలలేదు. బస్‌లోని పాసింజర కొందరు తలపాగాలు బిగించి క్రిందకు దిగి లారీ డ్రైవర్‌తో తగవుపడ్డారు. వాడు కొంచెం జంకాడు. లారీ ప్రక్కకు తీసాడు.

బస్ ముందుకు కదిలింది. తలపాగా పాసింజర్లు విజయగర్వంతో బస్ ఎక్కారు. వాళ్లందరూ ప్రణీత్‌కి విలన్స్ వలే కనిపించారు.

బైపాస్ స్టాప్ దగ్గర ఒక తాత, మనువడు బస క్కారు. తాత ఒకచోట సర్దుకుని కూర్చున్నాడు. మనవడు సరాసరి వచ్చి ప్రణీత్ ప్రక్క చేరాడు. పసివాడని వాడిని కిటికీ ప్రక్కన కూర్చోబెట్టాడు ప్రణీత్. వాడు కిటికీలోంచి కొంచెంసేపు బయటకు చూసాడు. బోరు కొట్టినట్టుంది. తల తిప్పి అటూ ఇటూ చూశాడు.

ముందు సీటులోని బ్యూటీ జడ క్రిందకు వేలాడుతుంటే చూసాడు. చటుక్కున ఆమె జడ పట్టుకులాగాడు.

అది చూసి ప్రణీత్ అదిరిపడ్డాడు. ''తప్పురా బాబూ! జడ లాగింది నేను అనుకోగలదు ఆవిడ'' అని చిన్నగా మందలించాడు. ప్రణీత్ మాట ఆమె చెవిన పడింది. వెనక్కు తిరిగి ఆ బుడతడి వంక 'తప్పుకదూ!' అన్నట్లు చూసి, ''నేనేమీ అలా అనుకోను'' అన్నట్లు ప్రణీత్ వంక చూసి జడ ముందుకు లాక్కుంది.

ప్రణీత్ తన ప్రక్కన కూర్చున్న చిన్నవాడి వంక అపురూపంగా చూశాడు. 'వయసులో చిన్నవాడే అయినా ఆ అందాలరాశి జడ ఎంత ఒడుపుగా లాగాడు' అనుకున్నాడు. ప్రణీత్ కంటికి ఆ పసివాడు పెద్ద హీరోలా కనిపించాడు.

అంతలో ఐస్‌క్రీమ్ బండి ఒకటి అటుపోతూ కనిపించింది. ఆ బ్యూటీ ఆ బండివంక చూడడం గమనించి ''కావాలా?'' అని అడిగాడు ప్రణీత్. ఆమె చటుక్కున వెనక్కు తిరిగింది. ''అబ్బే అడిగింది మిమ్మల్ని కాదు...వీడిని'' అని నసిగాడు ప్రణీత్.

అంతలో రెండు సీట్ల ముందు కూర్చున్న తాత ఒకరు వెనక్కు తిరిగి ప్రణీత్‌ని చూసి ''బాబూ! టైమెంత'' అని అడిగాడు.



మహిమాచౌదరి గ్లామర్ మహిమ
మిడ్‌నైట్ మసాలాలో
మిడ్‌నైట్ బ్యూటీ...
సెవెంటీ ఎంఎం స్క్రీన్‌లో
నాభి సుందరి హాయ్‌రే
హాయ్
కవ్వించే సీనిది...
కుర్రకారుకి కిర్రెక్కించే
హాట్ ఫీవర్ స్టిల్లిది
- విశ్రుత

ప్రణీత్ బుర్రలో మెరుపుమెరిసింది. మెరుపుతీగెతో మాట్లాడే ఛాన్స్ దొరికిందనుకున్నాడు. ''మేడం! నా వాచీ ఆగిపోయింది. టైమెంత అయిందో చెప్పరూ!'' అన్నాడు.

''క్వార్టర్ టూ టెన్'' అంది బ్యూటీ. 'స్వరం మధురం' అనుకున్నాడు ప్రణీత్. ఆమెకి థ్యాంక్స్ చెప్పి తాతవైపు తిరిగి ''పావుతక్కువ పది'' అని అనువదించి చెప్పాడు.

ఆ తాత ప్రణీత్ వంక, అతని చేతికున్న వాచీ వంక చూసి చిన్నగా నిట్టూర్చి ''చూడ్డానికి దొరబాబుల్లా ఉంటారు. పైన పటారం లోన లొటారం'' అని చుట్టతీసి వెలిగించాడు.

అది,విన్న మెరుపుతీగ ఫక్కున నవ్వింది. 'తాత న రువు తీసేసాడు' అనుకున్నాడు ప్రణీత్.

బస్ నాగులాపల్లి దాటింది. డ్రైవర్ బస్ నెమ్మది నడుపుతున్నా ప్రణీత్‌కి మాత్రం మహావేగంగా అనిపించింది. కిటికీలోంచి వస్తున్న గాలికి ఆమె ముంగురులు ఎగురుతూ అల్లరిపెడుతున్నాయి. మె ఎడమచేత్తో సుతారంగా వాటిని వెనక్కు తోసుకుంటున్నది. ప్రణీత్ చేయి మె కూర్చున్న సీటు రాడ్‌ను పట్టుకుని ఉంది. ఆమె ఒక్కింత వెనక్కి నితే ఆ స్పర్శతో పులకించాలని తహతహలాడుతున్నాడు. ఆమె ఒకటి, రె సార్లు వెనక్కు ఆనుకోబోయి మరలా ఆగింది. 'ఈమెకు వెనక గాని క లేవు కదా!' అని మరోసారి అనుకున్నాడు ప్రణీత్. కొద్దిసేపటికి అతని క ఫలించింది. ఆమె వెనక్కు ఆనుకుంది. ఆమె అందమైన వీపుమీది బ్యూటీస్పాట్ ప్రణీత్ చేతిని తాకింది. అతను మైమరచిపోయాడు. ఆమె విద్యుత్ఘాతం తగిలిన దానిలా ముందుకు జరిగి, అతని వంక చురుగ్గా చూసిం ''సారీ!'' అని గొణిగి చేయి వెనక్కు తీసుకున్నాడు ప్రణీత్.

బస్ ఒంపోలు దాటింది. గమ్యం చేరబోతున్నం కు కలత చెందాడు ప్రణీత్. 'ఈ ప్రయాణం జీవితకాలమైతే బావుణ్ణు' అనుకున్నాడు.

ఒక ప్రయాణికుడు ఆ మెరుపుతీగ ప్రక్కనున్న రకుతోటలు చూపిస్తూ 'బంగారు తీగెలు' అని చెప్పాడు.

''నిజంగా బంగారు తీగే!'' ఆ మెరుపుతీగ వం చూస్తూ గొణిగాడు ప్రణీత్. ఆమాట ఆమె చెవినపడినట్లుంది. వెన తిరిగి ప్రణీత్ వంక చూస్తూ కంటిరెప్పలు టపటపలాడించింది.

బస్ గంగదేవిపేట దాటింది. వచ్చేదే మునగపాక నేను బస్ దిగాలి. నేను బస్ దిగాలి' అని మనసులో మననం చేసుకున్నా ప్రణీత్. ప్రణీత్, తన ప్రియ నెచ్చెలిని విడిచిపోతున్నట్టు ఆమె వీపుమీ కందిబద్దంత పుట్టుమచ్చ వంక బాధగా చూసాడు. ఆ బ్యూటీస్పాట్ 'సారీ బాస్!' అన్నట్లు జాలిగా చూసింది. దాన్ని కళ్లతో తడిమి చేతిలోకి బ్యాగ్ సుకుని భారంగా పైకి లేచాడు. బస్ మునగపాక దగ్గర ఆగింది. ప్రణీత్ మె వంక బాధగా చూసి బస్ దిగాడు. అక్కడే నిలబడి ఆమె వంకే చూడ గాడు. ఎందుకో తెలీదు. ఆమెకూడా అతని మీదనే దృష్టి నిలిపింది.

బస్ కదిలింది. ప్రణీత్ ధైర్యం చేసి ఫ్లయింగ్ కిస్ విసిరాడు.

★ ★ ★

''ప్రణీత్! మంచి సంబంధం వచ్చింది. అన్నివి లా బాగుంది. రేపే వెళ్లి అమ్మాయిని చూద్దాం'' అన్నాడు విశ్వనాథం.

ప్రణీత్‌కి కొద్ది రోజుల క్రితం బస్‌లో చూసిన రుపుతీగ మదిలో మెదిలింది. ఆమె వీపు మీది బ్యూటీస్పాట్ గుర్తుకొచ్చింది. చిన్నగా నిట్టూర్చి ''పెళ్లికి అప్పుడే తొందరెందుకు? నాన్నా!'' అన్నాడు.

''చదువు పూర్తయింది. ఉద్యోగం కూడా చేస్తున్నావు. ఇంకా ఎందుకు ఆలస్యం? ఈసారి నా మాట కాదనకు'' అన్నాడు ప్రణీత్ తండ్రి.

ప్రణీత్ మౌనం వహించాడు. మరునాడు ప్రణీత్ తల్లిదండ్రులతో కలిసి పెళ్లి చూపులకు వెళ్లాడు. అక్కడవాళ్ళు బాగా రిసీవ్ చేసుకున్నారు. ఫలహారాలు పూర్తయ్యాయి. మరికొంచెంసేపటికి పెళ్లికూతుర్ని తీసుకొచ్చారు. కుతూహలంగా అటుచూసిన ప్రణీత్ ఉలిక్కిపడ్డాడు. ఆ అమ్మాయి ఎవరో కాదు... కొద్దిరోజుల క్రితం తను బస్‌లో అల్లరిపెట్టి, ఫ్లయింగ్ కిస్ విసిరిన అమ్మాయి. ప్రణీత్ గుండెలో బాంబు పేలింది. ఎప్పుడూ అమ్మాయిలను చూసి ఒద్దికగా ఉండే తను ఆరోజు పిచ్చిపట్టినట్లు అల్లరిగా ప్రవర్తించాడు. అదే ఇప్పుడు కొంపముంచింది. మంచి బ్యూటీ మిస్ అవుతున్నందుకు అతని హృదయం బాధతో మూలిగింది.

అదే క్షణం ఆ మెరుపుతీగ తలెత్తి ప్రణీత్ వంక చూసింది. ఆమె విశాలనయనాలు విస్మయంతో మరింత విశాలమయ్యాయి. 'నువ్వా?' అన్నట్లు చూసింది. ప్రణీత్ తలదించుకున్నాడు.

''నీ పేరేంటమ్మా!'' ప్రణీత్ తల్లి ప్రశ్నించింది. 'ప్రీతి' ఆ అమ్మాయి బదులిచ్చింది. 'మంచిపేరు. మిస్సయ్యాను.' మరలా బాధపడ్డాడు ప్రణీత్.

పెళ్లిచూపుల కార్యక్రమం ముగిసింది. ప్రణీత్ వాళ్ళు ఇంటికి వచ్చేసారు.

వారం తరువాత ప్రణీత్ తండ్రి కొడుకును దగ్గరకు పిలిచి ''ప్రణీత్! మొన్న మనం చూసిన సంబంధం వాళ్ల దగ్గరనించి ఉత్తరం వచ్చింది'' అని చెప్పాడు. తను చేసిన వెధవపని తండ్రికి తెలిసిపోయి ఉంటుందని సిగ్గుపడ్డాడు ప్రణీత్.

''ఆ అమ్మాయికి నీవు బాగా నచ్చావుట. నిన్ను తప్ప వేరెవ్వరినీ పెళ్లి చేసుకోదట. ముహూర్తాలు పెట్టుకోవడానికి వస్తున్నారు'' చెప్పాడు విశ్వనాథం. ప్రణీత్ నమ్మలేకపోయాడు. ఒక శుభముహూర్తాన పెళ్లి జరిగిపోయింది. మరొక శుభముహూర్తాన శోభనానికి ఏర్పాట్లు జరిగిపోయాయి.

''ప్రీతీ! ఎన్నడూ లేనిది ఆరోజు నిన్ను బస్‌లో అల్లరిపెట్టాను. నన్ను చెడ్డవాడిగా భావించి పెళ్లికి ఒప్పుకోవనుకున్నాను. కానీ నీవు ఒప్పుకున్నావు. ఎందుకని?'' కుతూహలంగా అడిగాడు ప్రణీత్.

''మీరు చేసిన అల్లరీ ఒక అల్లరేనా? అప్పుడే అనుకున్నాను. ఇలాంటి ముద్దపప్పు నాకు భర్తగా దొరికిదే బావుణ్ణని'' ప్రీతి అల్లరిగా నవ్వింది.

''నీకంటే ముందు నేను ఇష్టపడిందెవరినో తెలుసా?'' కొంటెగా అడిగాడు ప్రణీత్. ''ఎవర్ని?'' స్త్రీ సహజమైన అసూయతో అడిగింది ప్రీతి.

ప్రణీత్, ప్రీతి వీపు మీదనున్న కందిగింజంత పుట్టుమచ్చను ముద్దాడాడు. ప్రీతి హాయిగా నవ్వింది.

ప్రీతి వీపుమీద బ్యూటీస్పాట్, తనను తడుముతున్న ప్రణీత్ పెదవులతో 'ఇక మనం రోజూ కలవొచ్చు' అని గుసగుసలాడింది. ★